ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బన్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం, డిసెంబర్ 4, 2025 పేజీలు: 6






- మండలంలో 18 సర్పంచి స్థానాలు
- 80 సర్పంచ్ అభ్యర్థులు సై అంటే సై
- మండలం మొత్తంలో 182వార్డులు
- 28 వార్డు మెంబర్ల ఏకగ్రీవం
- 490 వార్డు మెంబర్లు పోటీలో ఉన్నారు

# గ్రామాల్లో యుద్ధ వాతావరణం




**భిక్కనూరు, నవంబర్ 3 (ప్రజాజ్యోతి)**

రాష్ట్రంలో సుదీర్ఘకాలం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో కామారెడ్డి జిల్లా, బిక్కనూరు మండలం లో 18 గ్రామ పంచాయతీలకు సంబంధించి 80 మంది అభ్యర్థులు నామినేషన్ వేసి బరిలో ఉన్నారు. మండలంలోని అన్ని గ్రామాలు కలిపి 182 వార్డులు ఉండగా, 490 వార్డు మెంబర్లు గా పోటీలో ఉన్నారు. 28 మంది వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో పోటీ చేసిన అభ్యర్థులకు బుధవారం సాయంత్రం ఎన్నికల గుర్తులను ప్రకటించడం జరిగింది.

**జోరు అందుకున్న ఎన్నికల ప్రచారం**

అభ్యర్థులకు ఎన్నికల గుర్తు ఇవ్వడంతో గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. ఎవరి పద్ధతుల్లో వారు ఓటర్లను ఆకట్టుకునే పనిలో ఉన్నారు. అభ్యర్థులు కుల సంఘాలను, యువజన సంఘాలను ఆకట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

**అవినీతి రహిత ఎన్నికల నిర్వహణ**

మునుపటితో పోలిస్తే గ్రామాల్లో ఎన్నికల వాడి వేడి తగ్గినట్టు కనిపిస్తుంది. గతంతో పోలిస్తే విద్య అధికులు ఎక్కువగా బరిలో ఉండడం వల్ల, అవినీతి ప్రలోభాలకు తావు లేకుండా అవినీతి రహిత ఎన్నికల నిర్వహణ జరిగేలా ఉంది.

**ఎంత చేసినా కుక్కతోక వంకరలా**

చట్టాలు ఎంత పటిష్టంగా అమలుపరిచినప్పటికీ కూడా, మాజీలు, ప్రస్తుత నాయకులు వారి వారి అనుభవాల ఆధారంగా చట్టం కళ్ళు కప్పి మద్యం, నగదుతో ఆకట్టుకునే పనిలో నిమగ్నం అయ్యారు. స్థానికంగా లేని ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ప్యాకేజీలను ఏర్పాటుకై సన్నాహాలు జరుగుతున్నాయి. ఏది ఎలా జరిగినా అభ్యర్థుల తలరాత రాసేది మాత్రం ఓటర్లే! వేసి చూడాలి అధికారం ఎవరిని వివరిస్తుందో?

# కలెక్టరేట్లో దివ్యాంగుల దినోత్సవం

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 3. (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము ను పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరం లో మహిళా, పిల్లలు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా సివిల్ జడ్జ్ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల

-మిగతా 2లో..




# బంధాలు..బంధుత్వాలు లేవు!

-బరిలో దిగడమే లక్ష్యం
-గ్రామాలలో పంచాయతీ ఎన్నికల వేడి
-రాజీ ప్రయత్నాలు ముమ్మరం
-కొన్నిచోట్ల నయానో భయానో ఒప్పుకోలు
-మరికొన్నిచోట్ల బుజ్జగింపులు చేసిన బరిలోకి పోటీదారులు

**నిజామాబాద్ రూరల్ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో పోటీకి దిగిన అభ్యర్థులు ప్రత్యర్థులను "రాజీ" చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్నిచోట్ల బంధాలు బంధుత్వాలను సైతం పక్కన పెడుతున్నారు రాజకీయంగా ప్రత్యర్థులుగ బరిలోకి దిగుతున్నారు. వీరిలో

-మిగతా 2లో..



# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం





**గాంధారి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిన్న జరిగిన దివ్యాంగుల ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను మల్లేశం ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారికి సమాన అవకాశాల కల్పనకు సమాజం మద్దతు ఇచ్చే వాతావరణం సృష్టించడం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. దివ్యాంగుల హక్కులు, గౌరవం, శ్రేయస్సు పట్ల అవగాహన పెంపొందించేందుకు ఐక్యరాజ్యసమితి 1992లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించిన విషయం గుర్తుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు భవాని, కల్పను శారీరక, మానసిక వికలాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి, సామాన్యులతో సమానంగా ఎదగాల్సిన అవసరాన్ని వివరించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాఠశాలలు, ఆర్థిక సహాయం, రవాణా భత్యం, వారానికి రెండుసార్లు వ్యాయామ పరీక్షలు, నిర్ధారణ శిబిరాలు, అర్హత పొందిన వారికి ఉపకరణాల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి పాఠశాలలో దివ్యాంగులను గుర్తించి వారికి తగిన సౌకర్యాలను అందించేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య, విజయ్, సాయన్న, శ్రీనివాసులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకుని దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో విద్యా రంగంలో, జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, దివ్యాంగులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత నడుం బిగించాలి

**సదాశివనగర్ డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాదకద్రావ్యాల నిర్ములనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు..దేశ భవిష్యత్ కు పునాదిగా నిలవాల్సిన యువత ఆల్కహాల్ %ః% మాదక ద్రావ్యాల మత్తులో జీవితాన్ని చిత్తూ చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి, డ్రగ్స్, మధ్యపానం వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలన్నారు. కామారెడ్డి జిల్లాని డ్రగ్ రహిత జిల్లాగా మార్చే సంకల్పంలో యువత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడికి లోనై సినిమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ప్రభావంతో డ్రగ్స్‌కు అలవాటు పడటం విచారకరమన్నారు. ఒత్తిడిని జయించేందుకు యోగా, ధ్యానం, క్రీడలపై దృష్టి సారించాలన్నారు. కళాశాలల యాజమాన్యాలు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. మత్తుపదార్థాల బారిన పడిన వారికీ భరోసాగా కామారెడ్డి పట్టణంలో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్యం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మాదకద్రవ్య ముక్త సమాజం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్ ప్రతినిధులు చరణ్,రాజు, నవీన్ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సాధ్యమే..ఒక్క అవకాశం ఇవ్వండి

## చేద్మల్ తాండ సర్పంచ్ అభ్యర్థి బస్సి దేవిసింగ్



**గాంధారి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల సందడి ఊపందుకుంది. గ్రామాభివృద్ధి, శాశ్వత పరిష్కారాలపై ప్రజల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ తరుణంలో అభ్యర్థులు తమ అభిప్రాయాలు, ప్రణాళికలను ప్రజల ముందుంచి విశ్వాసం పొందేందుకు శ్రమిస్తున్నారు. చేద్మల్ తాండకు చెందిన సర్పంచ్ అభ్యర్థి బస్సి దేవిసింగ్ కూడా ప్రజల్లో తిరుగుతూ, "ఒక్క అవకాశం ఇవ్వండి %-% గ్రామం అభివృద్ధి చేస్తా" నినాదంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. తాండ సమస్యలపై లోతైన అవగాహనతో ప్రజల వద్దకు వెళ్లిన ఆయను గ్రామాభివృద్ధే తన ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. దేవిసింగ్ మాట్లాడుతూ, తాండలో శుద్ధి తాగునీరు, పక్కా రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి రంగాల్లో తక్షణ చర్యలు తీసుకుంటానని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తానని, మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు మద్దతు పెంచుతానని తెలిపారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులతో సమన్వయంగా పని చేస్తానని చెప్పారు. "రాజకీయాల కోసం కాదు%ొ% సేవ కోసం సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నాను. ప్రజలు నమ్మితే గ్రామం రూపు మార్చడమే నా మొదటి కర్తవ్యం" అని దేవిసింగ్ పేర్కొన్నారు. యువత, విద్యావంతులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తమ ఓటుతో మంచి నాయకత్వాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. 'మీ అమూల్యమైన ఓటుతో నన్ను గెలిపించండి%ొ% అభివృద్ధి పథంలో మన చేద్మల్ తాండను ముందుకు తీసుకెళ్దాం" అని బస్సి దేవిసింగ్ ఓటర్లను వేడుకున్నారు.



## వికలాంగ విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేసిన అతిథులు




**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 3. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అతిథిలుగా జిల్లా న్యాయ సేవల ప్రదాత ముఖ్య కార్యదర్శి నాగరాణి, జనని హాస్పిటల్ పిల్లల వైద్యనిపుణులు అరవింద్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య లు వివిధ ఆటలలో గెలుపొందిన దివ్యాంగ ఫోన్ విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. పదో తరగతిలో 70 శాతం ఉత్తీర్ణత సాధించిన అంద విద్యార్థి లతీఫ్, డెఫెండెంట్ విద్యార్థి మహిక్ 75 శాతం ఇద్దరు విద్యార్థులకు బంగారు పథకాలను జిల్లా న్యాయ సేవల అధికారి నాగరాణి చేతుల మీదుగా అందించడం జరిగింది చెస్ క్యారమ్స్, రన్నింగ్ మ్యూజికల్ చైర్,లెమన్ అండ్ స్పూన్, మొదలైన డిపోటీలలో విజేతలకు బామూతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ వెంకట స్వామి, టీచర్ సారిక, ఎస్జిటి ప్రత్యేక ఉపాధ్యాయురాలు ప్రవళిక, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి**
కామారెడ్డి భవిత కేంద్రంలో అంతర్జాతీయ వివంగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవల ప్రదాత ముఖ్య కార్యదర్శి నగరాని మేడం శ్రీ జనని హాస్పిటల్ పిల్లల వైద్యనిపుణులు అరవింద్ కుమార్ మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య ఫిజియోథెరపిస్ట్ వెంకట స్వామి టీచర్ సారిక మేడం ఎస్జిటి ప్రత్యేక ఉపాధ్యాయురాలు ప్రవళిక మేడం మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది పదో తరగతిలో70% ఉత్తీర్ణత సాధించిన అంద విద్యార్థి లతీఫ్, డెఫెండెంట్ విద్యార్థి మహిక్ 75% ఇద్దరు విద్యార్థులకు బంగారు పథకాలను జిల్లా న్యాయ సేవల అధికారి నాగరాణి మేడం చేతుల మీదుగా అందించడం జరిగింది చెస్ క్యారమ్స్, రన్నింగ్ మ్యూజికల్ చైర్,లెమన్ అండ్ స్పూన్, మొదలైన డిపోటీలలో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# నామినేషన్ల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

## – ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్3(ప్రజాజ్యోతి):**
రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణలలో భాగంగా మండలంలో ఏర్పాటుచేసిన 8 నామినేషన్ల కేంద్రాల్లో గత మూడు రోజులుగా సర్పంచ్, వార్డు మెంబర్ లకు స్వీకరించారు. స్వీకరించిన నామినేషన్లను ఆయా నామినేషన్ కేంద్రాలలో పరిశీలనను బుధవారం అధికారులు పరిశీలించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల పరిశీలనను ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియ, నియమ నిబంధనలను పారదర్శకంగా చేపట్టాలని వచ్చిన నామినేషన్లను ఎలాంటి తప్పిదాల లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ల పరిశీలన అనంతరం మండలంలో 27 గ్రామపంచాయతీలకు గాను సర్పంచ్ అభ్యర్థులకు 130 నామినేషన్లు, 232 వార్డులకు 409 నామినేషన్లు దాఖలయ్యాయని, నామినేషన్ల పరిశీలనలో భాగంగా 33 సర్పంచ్,11 వార్డు మెంబర్ నామినేషన్‌ను తిరస్కరించినట్లు,దింతో సర్పంచ్ అభ్యర్థులకు



97,వార్డు స్థానాలకు 398 నామినేషన్లు వచ్చినట్లు సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆర్డీవో వెంట తహశీల్దార్ శ్రీనివాస్ రావు,డీఎల్పీవో సురేందర్ ఉన్నారు.

## సిద్దాపూర్ తాండలో శ్రీశ్రీశ్రీ శివ పంచయాతన సహిత దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం

# వైభవంగా ముగింపుపంచయాతన సహిత





**గాంధారి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)**
సిద్దాపూర్ తాండలో శ్రీ శ్రీ శ్రీ శివ పంచాయతన సహిత దుర్గాదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం బుధవారం మూడవ రోజుతో ఘనంగా, భక్తి శ్రద్ధల నడుమ ముగిసింది. మూడు రోజులపాటు సాగిన ఈ మహోత్సవానికి గాంధారి, వర్ని, కంగ్టి, నేరడిగొండ, ఇంద్రవెల్లి సహా పలు మండలాల తాండల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభ తీసుకువచ్చారు. ఉత్సవాల్లో భాగంగా లాభనా సాంప్రదాయ దుస్తుల్లో ఆడపడుచులు అటపాటలతో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా చేసిన నృత్యాలు, ఫోల్క్ పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. మహోత్సవ ప్రధాన కర్మాచరణలో సరిచంద్ మహారాజ్, బాలయోగి కృష్ణ మహారాజ్, సూరత్ మహారాజ్, దారియావ్ సింగ్ మహారాజ్, రామ్ సింగ్ మహారాజ్, మంగళ చంద్ మహారాజ్ పాల్గొని అర్చకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబ్బ తాండ, నారాయణపూర్, చింతల్‌పేట్ తాండ మహారాజ్ కూడా పాల్గొని ఆలయ ఉత్సవాలకు మరింత వైభవం చేకూర్చారు. లాభనా యువకులు ఖేల్ ఖుద్ సాంప్రదాయ నృత్యం చేసి భక్తుల్లో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో ధార్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సమైక్యతను ప్రదర్శించే అన్నదాన




సేవను పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తులకు ప్రసాదం, భోజనం అందించడంతో సర్వత్రా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ మహోత్సవం సిద్దాపూర్ తాండ సాంస్కృతిక సంపదను, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగిందని నిర్వాహకులు తెలిపారు. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించండి

### లింగాపురం బాలయ్య

**రామారెడ్డి డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)**
ఇసన్నపల్లి గ్రామ సర్పంచ్ బ్యాట్ గుర్తు అభ్యర్థిగా బాలయ్య నామినేషన్ వేయడం జరిగింది. బాలయ్య మాట్లాడుతూ ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు. ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు. గ్రామాభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వచ్చును మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.



## సీఎం దిష్టిబొమ్మ దహనం



**సదాశివనగర్ డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవి,దేవతల పైన హేళన చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ అనుచిత వాక్యాలు చేసినందుకు బిజెపి రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపుమేరకు సదాశివనగర్ బిజెపి మండల అధ్యక్షులు కు%శీ%టారా%శీ%రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అవమానకరమైన మాటలతో హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పుల గంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అమృత భూంరావు, హెూటల్ మోహన్ రాజ్, రాజమౌళి, బాలయ్య, చిట్టెపు ఆశన్న, ప్రదీప్, శ్రీహరి, నవీన్, రాజు, కరుణాకర్ రెడ్డి, బాలయ్య, గంగయ్య, ధర్మపురి, ఐటీ సెల్ పట్టణ అధ్యక్షులు నరేందర్, నిమ్మల బోయిన గంగాధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కంపల్లి సర్పంచ్ ఏకగ్రీవం

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్03(ప్రజాజ్యోతి)**
నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని, సర్పంచ్ గా గుండారం వెంకాగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. దింతో మండలంలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి.



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### అభ్యర్థి పొన్న సరిత గోవర్ధన్

**సదాశివనగర్ డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి)**
సదాశివనగర్ మండలం మల్లుపెట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పొన్న సరిత గోవర్ధన్ కు మీయొక్క అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థి సరిత మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా ఒకసారి అవకాశం ఇవ్వండి నన్ను గెలిపించండి అన్ని విధాలుగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాను. రాజకీయంగా, ఆర్థికంగా, సమాజ సేవకు, ముందుండి సేవ చేయడానికి ఈ యొక్క అవకాశాన్ని నిస్వార్థంగా గ్రామ ప్రజలకు అక్కలకు అన్నలకు తమ్ముళ్లకు చెల్లెళ్లకు ముఖ్యంగా యువతకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఒకసారి అవకాశం ఇవ్వండిఅభివృద్ధి చేసి చూపెడతా ఆశతో ఉన్న వాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడు ఆశయంతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపెడతానని దయచేసి ఒక్క అవకాశం ఇచ్చి మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి నన్ను ఆశీర్వదించ వలసిందిగా కోరారు.



# ప్రజా సంక్షేమానికి తల వంచి పని చేస్తా

## అభ్యర్థి బండి ప్రవీణ్. ఎంబీఏ

**రామారెడ్డి డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బండి ప్రవీణ్ కు లేడీ పర్స్ గుర్తు కేటాయించడం జరిగింది. సర్పంచ్ గా గెలిపిస్తే అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉండి.ప్రజల కష్టాలే నా కష్టాలు ప్రజలే నా కుటుంబం సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని నమ్మే వ్యక్తిని సామాన్య ప్రజల సమస్యలను పరిష్కారం చేయడానికి కృషి చేసి వారికీ న్యాయం చేయడం నా అదృష్టంగా భావించే వ్యక్తిని కాబట్టి దయచేసి గ్రామ పెద్దలు ప్రజలు ముఖ్యంగా యువత, గ్రామానికి సేవ చేయడానికి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. యువతకు గ్రౌండ్ డెవలప్మెంట్ మినీ స్టేడియం, యువతకు స్టడీ మెటీరియల్, డిజిటల్ లైబ్రరీ, పచ్చని ప్రకృతితో వినోదం ఆహ్లాదం కలిగించే విధంగా ఉద్యానవనాన్ని ఏర్పాటు చేయడం. అన్ని రకాల అర్హతలు కలిగిన పెన్షన్ బాధితులకు తక్షణమే సమస్యను పరిష్కరిస్తాను, త్రాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అన్ని విధాలుగా సమన్యాయం జరిగేలా కృషి చేస్తాను, ముఖ్యంగా పటేల్ చెరువు వద్ద చివరి అంతిమయాత్రల స్థలం వైకుంతధామం ను తక్షణమే ప్రథమ కర్తవ్యం గా భావించి సమస్యను తీరుస్తాను. చేస్తాను, గల్లీ గల్లీకి ఎల్ఈడి లైట్స్, ప్రధాన చౌరస్తాలలో ఎల్ఈడి ఐమాక్స్ లైట్స్, సీతారామచంద్రస్వామి ఆలయానికి అభివృద్ధికి కృషి చేస్తా, ఎలాంటి అవినీతికి పాల్పడకుండా నిశ్చలంగా ప్రజా సంక్షేమం కోసం 24ఐ365 రోజులు అందుబాటులో ఉండే విధంగా గ్రామంలో ఫోన్ నెంబర్ ను కేటాయిస్తాను, వార్డు వార్డుకు ప్రజా సమస్యల బాక్సులు పెట్టిస్తాను, వాటిని ప్రజా



క్షేత్రమైనటువంటి గ్రామసభలో తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాను, సర్పంచ్ అనేది ఒక్క పదవి ఒక్క బాధ్యత పనిచేయడానికి ఇచ్చే అవకాశం మాత్రమే ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు లేడీ పర్స్ మహిళా పర్సు గుర్తుకు సీరియల్ నెంబర్ 5 ను గెలిపించాలని కోరుకున్నాను. సదా మీ సేవలో కొలువై ఉంటాను. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపెడతాను

# అయ్యప్ప మాల 18 సార్లు ధరించిన చిన్న నర్సయ్య





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 3 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామం బుధవారం భక్తి రసంలో మునిగిపోయింది. గ్రామానికి చెందిన ప్యాట్ల చిన్న నర్సయ్య (బుచ్చన్న) అత్యంత భక్తిశ్రద్ధలతో మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామిపై అపారమైన విశ్వాసంతో ఆయన వరుసగా 18 సార్లు మాల ధరించి గురుస్వామిగా ఎదిగిన తీరు గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా స్వాములు భారీగా పాల్గొని కార్యక్రమానికి మహోత్సవ వాతావరణాన్ని నెలకొల్పారు. తెల్లవారుజాము నుండి ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో భజనలు, అర్చనలు, హారతులు గంభీరంగా సాగాయి. "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో చిన్న వాల్గోట్ గ్రామమంతా ఆధ్యాత్మిక తరంగాలతో మార్మోగిపోయింది.

గురుస్వామిగా నర్సయ్య స్వామి భక్తులకు అయ్యప్ప దర్శన మహిమలు, పూజా విధానాలు, దీక్షా ఆచారాలు వివరించడంతో పాటు, భక్తి మార్గంలో నడవడానికి కావలసిన నియమాలు, నియమానుష్టానాల ప్రాధాన్యతను తెలియజేశారు. స్వాములు అందరూ పరస్పరం శరణం చెప్పుకొని ఐక్యభావాన్ని వ్యక్తపరిచిన దృశ్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూజ అనంతరం అన్నదానం నిర్వహించగా గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ప్యాట్ల చిన్న నర్సయ్య స్వామి భక్తికి, గురుభక్తికి గ్రామ ప్రజలు విశేష కృతజ్ఞతలు తెలిపి ఆయన ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. చిన్న వాల్గోట్ గ్రామంలో నిర్వహించిన ఈ మహా పడిపూజ ఆధ్యాత్మిక పవిత్రతను ప్రతిబింబించడంతో పాటు, గ్రామంలో ఐక్యతుభక్తిసేవా విలువలకు కొత్త ఊతాన్ని ఇచ్చింది.

# గ్రామ ప్రజల ఆశీర్వాదంతో దండిగుట్ట సర్పంచ్ ఏకగ్రీవం.



**రెంజల్, డిసెంబర్ 03 ( ప్రజాజ్యోతి) :**

రెంజల్ మండలం దండిగుట్ట గ్రామ సర్పంచ్ గా మొదటి విడత ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ధనుంజయ్ ను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధనుంజయ్ మాట్లాడుతు నా మీద నమ్మకంతో గ్రామ ప్రజలు అందరు ఏకమై నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల కోసం నిరంతరం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. మంచినిటి సరఫరా తదితర కార్యక్రమాలు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో ముందుకెళ్తానని హామీ ఇచ్చారు

# రామారెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ఖరారు




**రామారెడ్డి డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా బుధవారం సాయంత్రం అభ్యర్థుల జాబితాను నోటీసు బోర్డుపై ఖరారు చేయడం జరిగింది. నామినేషన్ల పర్వం ముగిసిన తర్వాత ఎన్నికల అధికారులు స్క్రూటీ ని నిర్వహించి తదుపరి విత్ డ్రా లకు అవకాశం ఇచ్చి అధికారులు అభ్యర్థులను ఖరారు చేయడం జరిగింది. బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా ఒకటో నెంబర్ అభ్యర్థి గొల్లపల్లి లక్ష్మా గౌడ్ ఉంగరం గుర్తు, రెండవ అభ్యర్థి తుపాకుల రాజేందర్ గౌడ్ కత్తెర గుర్తు, మూడవ అభ్యర్థి నోముల సందీప్ కుమార్ బ్యాట్ గుర్తు, నాల్గవ అభ్యర్థి పడిగల శ్రీనివాస్ ఫుట్బాల్ గుర్తు, ఐదవ అభ్యర్థి బండి ప్రవీణ్ కుమార్ కు లేడీస్ పర్స్ గుర్తు, ఆరవ అభ్యర్థి మహిపాల్ ల్యాగల టీవీ రిమోట్ గుర్తు కేటాయించడం జరిగింది. అని ఎన్నికల అధికారులు తెలపడం జరిగింది.

# కమ్మర్ పల్లిలో మొదటిరోజు 24 నామినేషన్ల దాఖలు

**- సర్పంచ్ స్థానాలకు 10, వార్డు స్థానాలకు 14**

**కమ్మర్ పల్లి డిసెంబర్ 3,ప్రజా జ్యోతి**

మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగాకమ్మర్ పల్లి మండలంలో నామినేషన్ల మొదటి రోజైన బుధవారం 24 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మండలంలో 14 గ్రామపంచాయతీలు, 138 వార్డు స్థానాలు ఉన్నాయి. వీటిలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 10, వార్డు స్థానాలకు 14 నామినేషన్లు దాఖలు అయ్యాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలకు గాను మండలాన్ని నాలుగు కస్టర్లుగా విభజించారు. కోనాపూర్ క్లస్టర్ లో 3 గ్రామ పంచాయతీలు, 24 వార్డులు ఉండగా సర్పంచ్ స్థానాలకు 4, వార్డు స్థానాలకు 4 నామినేషన్లు వచ్చాయి. కోన సముందర్ క్లస్టర్ పరిధిలో 4 గ్రామ పంచాయతీలు, 36 వార్డులు ఉండగా సర్పంచ్ స్థానాలకు 3, వార్డు స్థానాలకు 4 నామినేషన్లు దాఖలయ్యాయి. చౌట్ పల్లి క్లస్టర్ పరిధిలో 3 గ్రామ పంచాయతీలు, 36 వార్డులు ఉండగా సర్పంచ్ స్థానాలకు 2, వార్డు స్థానాలకు 2 నామినేషన్లు వచ్చాయి. కమ్మర్ పల్లి క్లస్టర్ పరిధిలో 4 గ్రామ పంచాయతీలు, 42 వార్డులు ఉండగా సర్పంచ్ స్థానాలకు ఒకటి, వార్డు స్థానాలకు 3 నామినేషన్లు మొదటిరోజు దాఖలైనట్లు ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ తెలిపారు. 111

# సిరికొండ మండలంలో సర్పంచులు 148 వార్డు మెంబర్లు 583 నామినేషన్లు

**నిజాంబాద్ రూరల్: డిసెంబర్, 3 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో బుధవారం క్లస్టర్ కార్యాలయంలో సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ పత్రాలను స్క్రూటీంన్ చేస్తున్న కార్యాలయాన్ని పరిశీలించిన ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిరికొండ మండలంలో 30 గ్రామ పంచాయతీలకు, సర్పంచులకు 148 నామినేషన్లు వేయగా 264 వార్డ్ మెంబర్లకు, 583 నామినేషన్లు వచ్చాయని అన్నారు మంగళవారం రాత్రి 12 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగిందని ఎంపీడీవో తెలిపారు.

